*యౌవనంలోవున్న అందమైన స్త్రీని చూస్తే అనుభవించాలనుకునే రాజేష్‌లాంటి వాళ్ళకు గుణపాఠం చెప్పేవాళ్ళుండకపోతారా?*

రాజేష్ నోట్లో నీళ్ళూరాయి.... రెండు బొట్లు జారి ప్యాంట్ మీద పడ్డాయి.... అప్రయత్నంగానే కారు స్లోచేశాడు.

ఎదురుగా ఈత చాపొకటి చుట్టగా చుట్టి, దాన్ని నెత్తిమీద పెట్టుకుని – నడుంకి పిల్లాణ్ణి కట్టుకుని – ఒక రొమ్ము వాడి నోటి కప్పగించి - రెండు చేతుల్తో చకచకా ఈతాకుల చాపనల్లుతూ – నిర్విచారంగా నడిచివస్తోంది లచ్చి.

పిటపిట లాడ్తూన్న తెల్లటి ఒళ్ళు .... తైల సంస్కారం లేకున్నా. వంకీలుతిరిగి ఓ వింత సోయగాన్నిస్తోన్న జుత్తూ.... ఓహ్.... బిచ్చగాళ్ళలో కూడా యింత అందమైన మనుషులుంటారా....ఆలోచిస్తూ. ఆశ్చర్యపోతున్నాడు రాజేష్.

తను చూసిన బ్లూ ఫిల్మ్‌లూ,- ఫారిన్ నుంచి తెప్పించుకుని తను రోజూ దొంగతనంగా చూసే ఆడవాళ్ళ నగ్న చిత్రాల ఆల్బమ్స్ .... అన్నీ కళ్ళముందు మెదిలాయి. క్షణం గడిచిపోతే కళ్ళ ముందున్న కమనీయ దృశ్యం కరిగిపోయేలా వుంది. ఏదో వంకతో ఆగి — తనివి తీరా ఆ సౌందర్య రాశిని చూసే

ఒక జెర్క్ ఇచ్చి కారు ఆగిపోయింది.

"ఏమైందండీ?" అంటూ కళ్ళు తెరిచింది-అంతవరకూ అతడి భుజమ్మీదానుకుని నిద్రపోతూన్న అతడి అర్ధాంగి విమల.

"కారు ట్రబులిచ్చింది."

"ఇప్పుడెలా?" విసుగ్గా అడిగింది. "అసలు మిమ్మల్ని ముందే ఒకసారిచెకప్ చేసుకోమన్నాను. విన్నారా? అసలే ఇది ఇంటీరియర్ రూట్. కనుచూపు మేరలో ఎక్కడా కనీసం చెట్లయినా లేవు కూర్చోవడానికి– ఇంత ఉక్కబోస్తూంటే ఈ కార్లో ఎలా కూర్చునేదీ?"

"నన్నేం చేయమంటావ్ విమలా? ఆ వెధవ డ్రైవర్‌గాడు కారు కండిషన్లోనే వుందన్నాడు అయినా వుత్తినే ఎందుకలా గాభరా పెడ్తావ్. పెద్ద ట్రబులేమీ వుండకపోవచ్చు! ఎవరేనా కాస్త ముందుకు తోస్తే- నడుస్తుందేమో చూద్దాం."

కార్లోగాలి ఆడక—ఆమె ఒళ్ళో నిద్రిస్తోన్న బాబు కేర్ మన్నాడు. మిల్క్ ఫీడర్ వాడి నోటి కందించింది.

"ఏయ్, ఇలారా" తన కారుదాటి వెళ్ళిపోతూన్న లచ్చిని వెనక్కి పిలిచాడు రాజేష్.

"ఏంది దొరా!" అంటూ వచ్చి నించుంది లచ్చి.

"నీ పేరు....?"

చెప్పింది


"చూడు లచ్చీ - మా కారు పాడయింది. కదలడంలేదు. కాస్త తోస్తావా?"

నోరు ఆమెతో మాట్లాడ్తోంది- కళ్ళు ఆమె అంగాంగాల్నీ పరిశీలిస్తున్నాయి.



# కాలని తెప్ప

అమృతలత



"అదేంబాగ్గెం దొరా! తోత్తా!" అంటూ ముందుకు వచ్చింది. తన గుండెల కంటుకుని పాలు తాగుతున్న పసివాణ్ణి చేతుల్లోకి తీసుకుంది. అంతే - ఆచ్ఛాదనలేని ఆమె అందం అతడి కళ్ళకు మిరుమిట్లు గొల్పింది. తీయటిషాక్ శరీరమంతా జరజరా పాకింది. నరాలు జివ్వుమన్నాయి. రాజేష్ కళ్ళప్పగించి అలాగే చూస్తూండిపోయాడు. విమల ముఖం చిటపటలాడిస్తూ కళ్ళు తిప్పుకుంది. వాళ్ళ మనోభావాలు చదవడంరాని లచ్చిమాత్రం వాళ్ళ కళ్ళ ముందే తీరిగ్గా రవికను దగ్గరకు లాక్కుని మూడేసుకుంది.

రాజేష్ అప్పటికి తేరుకుని "విమలా నువ్వుకూడా దిగి, ఒక చెయ్యి వెయ్యి పాపం! ఒకత్తే ఎలా తోస్తుందీ?" అజ్ఞాపించాడు. విమల కార్లోవుంటే రియర్ వ్యూలోంచి లచ్చి అందాల్ని చూడటం పడదు మరి. రుసరుసలాడ్తూ కిందికి దిగింది విమల.

"నా సంటోణ్ని యాడ పండుకోబెట్టను దొరా, కింద పండుకోబెద్దామంటే- యాడా ఓ పెట్టయినా లేదు- ఓ పక్క ఎండేమో మండిపోతున్నాది- కారు బాగయ్యేదాకా కార్లో పడుకోబెట్టనేటి?" లచ్చి అడుగుతోంది.

ఒక నిముషం, విమల ముందుసీట్లో పడుకుని పాలు తాగుతూన్న తన పిల్లాడివెపూ—లచ్చి చేతుల్లోవున్న ఆమెకొడుకు వంకా మార్చి మార్చి చూసింది. లచ్చి కొడుకు వొంటిమీద అక్కడక్కడా గజ్జికంపర మెత్తింది. ఒద్దంటే కారు తోయకుండా వెళ్ళిపోతుందేమో!

రెండు నిముషా లాలోచించి 'సరే' అంటూ డిక్కీలోంచి కారు తుడిచే పొడుగాటి గుడ్డ నొకటి తెచ్చి దాన్ని వెనుక సీట్లో పరిచి, దాన్లో లచ్చి కొడుకుని పడుకోబెట్ట మన్నట్టు సైగచేసింది.

కార్లో తన కొడుకుని పడుకోబెట్టాక— వాణ్ణిచూసి మహా సంబర పడిపోతూ "ఇయ్యాల తన కొడుకు కార్లో మారాజుకి మల్లె ఎంత దర్జాగా పడుకున్నాడో- మావతో సెప్పాల"- అనుకుంటూ మురిసిపోయింది లచ్చి

"ఏయ్ లచ్చీ! ఎంత సేపూ అక్కడ. త్వరగా రా -" పిలిచింది విమల. కారు వెనుకనుంచి- లచ్చి వెళ్ళింది కారు తోయడానికి. చీరని బిగించి - గోచీకట్టింది తెల్లటి తొడలు బయటపడ్డాయి. విమలకి ఒళ్ళుమండింది. తన దగ్గరికి లచ్చిని రమ్మని పిలిచి. రాజేష్‌కి వినబడకుండా అంది విమల "ఆ గోచీ ఎందుకూ? గోచీ లేకుండా నేను తోయల్లేదా? అయినా సిగ్గూ లజ్జా లేకుండా, రవికను తీసేసి- మగాళ్ళందరి ముందూ పాలిస్తూ రోడ్డుమీద నడవడమేమిటి అసహ్యంగా- ఎక్కడైనా ఒక చోటకాసేపుకూర్చుని పాలివ్వకూడదూ?"

'రోడ్డుమీద ఎల్తూ పాలీకూడదా? అదేమైనా సెయ్యకూడని పనేటి సాటుమాటుగా యీటానికి- అయినా ఓసోటే పాలితూ కూసుంటే పనులెట్టా జరుగుతాయి. తను ఇల్లిల్లూ తిరిగిబువ్వెట్టా అడుక్కుంటుంది. ఏటో ఈ పెద్దోల్ల బతుకులూ- యీల్ల యవ్వారాలూ సిత్రంగుంటయ్' అనుకుంది.

"ఇదిగో చూడూ- రవికని మూడేసుకున్నావ్ బాగానే వుందిగానీ- ఆ పైటనెందుకలా నడుంకి అడ్డంగాకటుకుంటావ్? అది వుందెందుకూ? దాన్ని తీసి- ఏదీ యిలా నాలా కప్పుకో!"

లచ్చికి నవ్వొచ్చింది.

"ఏం ఎందుకలా నవ్వుతావ్?" ముఖం చిట్లించింది విమల.

"కాకపోతే యేంటి దొర్సానీ - యాడాది కొక్క కోక తెత్తాడు మా మావ- దాన్ని రెండుగా సింపుకుని నేనోటీ- ఆడి సెల్లెలోటీ సుట్టుకుంటాం...." నవ్వుతూనే చెప్తోంది లచ్చి.


'సరి సరి!- నీకు తోడు, నీలాంటి వాళ్ళు యింకానా? హారిబుల్' గొణుక్కుంది విమల.

"ఏదో తవరు సెప్తున్నారని తవరి కోసం యిప్పుడు యేసుకుంటుండాను సూడండి" అంటూ నడుంకి దోపుకున్న చీర కొంగులాగి దాన్నితీసి గుండెలమీద కప్పుకోవడానికి విఫల ప్రయత్నంచేసింది. జానెడుకూడా లేని ఆ కొంగు, ఎటూచాలక ఏ అందాన్నీ కప్పి పుచ్చలేకపోయింది. ఇక చేసేదిలేక దాన్ని యెప్పట్లానే బొడ్డు దగ్గర మళ్ళీ దోపి. "చమించండమ్మా- ఈ సీర సాల్దు. తమరిది పాతసీర ఓటిత్తే- తవరు సెప్పినట్టే కట్టుకుంటాను" అంది లచ్చి ఆశగా.

"నాకే పెట్టావ్ ఎసరూ?" అనుకుంటూ. "నేను.... పెళ్ళికి వెళ్తున్నాను. అన్నీ పట్టు చీరలు .... ఇక్కడెక్కడివీ పాతచీరలు!" అంటూ నసిగింది. ఇంకా ఏమ్మాట్లాడ్తే, మళ్ళీ ఏం అడుగుతుందో అనుకుని: "ఏమండీ, తొయ్యమంటారా?" అడిగింది భర్తని.

"ఊఁ" అన్నాడు రాజేష్ పరధ్యాన్నంగా. ఇద్దరూ కలిసి నెట్టారు. రెండడుగులు ముందుకి వెళ్ళి ఆగిపోయింది కారు. కారు తోయడానికి లచ్చి వంగినప్పుడల్లా. ఆమె రవికలోంచి తొంగి చూస్తోన్న అందం అతణ్ణి పిచ్చివాణ్ణి చేస్తూంది. అరుదుగా లభించే ఈ కంట్రీబ్యూటీని అనుభవించని జన్మ మియర్ వేస్ట్ - విమలని వెంటవేసుకుని పెళ్ళికి వచ్చినందుకు తనను తాను తిట్టుకున్నాడు. ఈ అందాన్ని కనీసం ఒక్కసారయినా అనుభవించి తీరాలి. ఇప్పుడెలా- ఏం చేయాలీ? ఏదో చేయాలి ఏది చేసైనాసరే- ఎంత కష్టమైనా సరే ఈ రోజు దాన్ని తన స్వంతం చేసుకోవాలి' రాజేష్ ఆలోచిస్తున్నాడు.

మెరుపులాంటి ఆలోచన తట్టింది. విమలని గమ్యస్థానం చేర్చి. ఒంటరిగా మళ్ళీ యిదే కార్లో వెనక్కి వచ్చి. ఒకసారి ట్రయ్ చేసి చూస్తే.... అవును ఈ ఐడియా బావుంది. అతడి ముఖం వెలిగి




పోయింది. అంతే ఎవరూ తోయకుండానే రయ్‌న కారు స్టార్టయింది.

"విమలా! కమాన్, క్విక్! కారు బాగయింది త్వరగా ఎక్కు. వెళ్దాం - అవతల పెళ్ళికి లేటైపోతూంది" తొందర పెట్టాడు

కారు పాడయిందనే వంకతో - కారు బాగుచేయకుండా లచ్చిని చూస్తూ ఎన్ని గంటలు గడుపుతాడో ఖర్మ అని భయపడ్తోన్న విమలకి అతడి ప్రవర్తన ఆశ్చర్యం కల్గించింది. తన మొగుడు ఒక్కసారిగా అంత బుద్ధిమంతుడై పోయినందుకు సంతోషమూ కల్గింది. అందుకే క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే వెళ్ళి ముందు సీట్లో కూర్చుని, తన కొడుకుని ఒళ్ళోకి తీసుకుంది.

లచ్చి వెళ్ళి - వెనుక సీట్లో పడుకున్న తన కొడుకుని ఎత్తుకుని వాణ్ణి తన గుండెలకు పొదివి పట్టుకుని "దండాలు దొరా!" అంటూ చేతులు జోడించింది రాజేష్‌ని చూస్తూ.

రాజేష్ మాట్లాడకుండా విలాసంగా సిగరెట్ వెలిగించాడు.

"జాగర్తగా ఎల్లండమ్మా మున్ముందు రోడ్డసలే బాగోలేదు" చెప్పింది లచ్చి.

లచ్చితో యిక మాట్లాడాలనిపించలేదు విమలకి, "ఏమిటండీ యింకా ఆలస్యం? అవతల పెళ్ళికి లేటైపోతుందేనూ...." రాజేష్‌ని తొందర పెట్టింది.

రాజేష్ కారు ముందుకి పోనిచ్చాడు—వెనుకసీట్లో అంతదాకా లచ్చి పడుకున్న కారు తుడిచేగుడ్డని ఓ కాగితంతో పటీ. చేకితీసి- కిటకీలోంచి బయటికి విసిరి కొట్టింది విమల- అది గాల్లో ఎగిరి- వెళ్ళి లచ్చిముఖాన్ని ముద్దెట్టుకుంది

క్రమేణా లచ్చి రూపం కనుమరుగైపోయింది. విమల గుండెలు కుదుటపడ్డాయి. రాజేష్ భుజమ్మీద సుతారంగా తల ఆనించి పడుకుంది. రాజేష్ అదేమీ పట్టించుకునే స్థితిలో లేడు. అతడి మనస్సంతా లచ్చి చుట్టే పరిభ్రమిస్తోంది. పెళ్ళి పందిట్లో విమలని దించి ఓ పది నిముషాలు అక్కడుండి విమలకి చెప్పకుండా కారేసుకుని యెప్పుడెప్పుడు వెనక్కి వచ్చి లచ్చిని కలుసుకోవాలా అని అతని మనసు వేగిరపడ్తోంది. రోడ్డుప్రక్కనే వున్న రాయిని చూశాడు యింకా పదికిలోమీటర్లుంది. పది నిముషాల్లో వెళ్ళొచ్చు.. అక్కడో పది నిముషాలు .... తిరిగి రావడానికి మరో పదినిముషాలు వెరసి అరగంట....కాదూ కూడదంటే ముప్పావు గంటలో తను లచ్చిని కలుసుకోవచ్చు. అతడి మనసు గాల్లో తేలిపోతూంది. స్పీడ్ పెంచాడు.

విమల లచ్చిని మరిచిపోలేకపోతూంది. పాలిస్తే అందం పోతుందని మొగుడు ఆదేపనిగా పోరితే, పిల్లాడు పుట్టిన నెలకే పాలు మాన్పించి- రోజూ విటమినైజ్డు ఫుడ్స్ తీసుకుంటూంది తను- రోజురోజుకీ తను ఎండిపోతుందే తప్ప- ఏ గుణమూ కన్పించట్లేదు

ఏడాది పొడవునా కొడుక్కి పాలిస్తున్నా. లేశమైనా లచ్చి అందం ఎందుకు సడలిపోలేదో. అడుక్కుతింటూ గొడ్డుకారం వేసుకుని తినే లచ్చి అంత పుష్టిగా ఎలా వుందో విమలకి అర్థం కాలేదు.

ఆమె ఆలోచనలకు అంతరాయం కలిస్తూ, కారు పెళ్ళి వాళ్ళింటి ముందాగింది. విమలని అక్కడ దించి ఆమెకే సాకో చెప్పి వెనక్కి వచ్చిన రాజేష్‌కి మూడు లీటర్ల పెట్రోల్ దండుగయిందే తప్ప, ఎక్కడా లచ్చి కన్పించనేలేదు.


పెళ్ళయ్యాక మర్నాడుదయం అదే కార్లో తిరుగుముఖం పటారు రాజేష్ దంపతులు. తిరిగి వస్తూంటే దారంతా ఆ క్రితం రోజు జరిగిన సంఘటనే గుర్తొస్తుంది రాజేష్‌కి-విమలకీ అలాగేవుంది.

'మళ్ళీ ఎక్కడైనా లచ్చి ఎదురైతే బావుణ్ణు!' అని రాజేష్- 'ఎక్కడా కన్పించకపోతే బావుణ్ణు!' అని విమలా- ఎవరి ఆలోచనల్లో వాళ్ళున్నారు.

అసలు లచ్చి కన్పిస్తుందేమోనన్న ఆశతోనే - కావాలనే పెళ్ళి వాళ్ళ కార్లూ, స్కూటర్లూ వగైరా వాహనాలన్నీ పోనిచ్చి, తీరిగ్గా భార్యామణితో బయల్దేరాడు రాజేష్.

మిట్ట మధ్యాహ్నం- సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. వడగాల్పులు కొరడాల్ని ఝులిపిస్తున్నాయి. కనుచూపు మేరలో చెటూ చేమా ఏమీ కన్పించట్లేదు. అప్పటికే అరగంట నుంచి ప్రయాణం చేస్తున్నారు. వాళ్ళ వూరు చేరుకోవాలంటే యింకా ఎంత లేదన్నా రెండు గంటలు పడ్తుంది.

మాటి మాటికి ఎండిపోతూన్న పెదవుల్ని నాలుకతో తడుపుకుంటూ డ్రైవ్ చేస్తున్నాడు రాజేష్. ఉన్నట్లుండి కారు యింజన్ శబ్దంలో మార్పు వచ్చింది. ఒక ఫర్లాంగు దూరంవెళ్ళి కారు ఆగిపోయింది. ఆ క్రితంరోజు లచ్చికోసం ఆగరాబాదరాగా వెనక్కి వస్తూ, ఆ కంకర రోడ్డుమీద




సినీ & ఫైన్ ఆర్ట్స్ ప్రమోటర్స్,

కూర్మయ్య వీధి, అరండల్ పేట.

విజయవాడ—2.

వివిధ రంగములలోని కళాకారులకు మరియు కళాభిరుచిగల ఔత్సాహికులకు మంచి అవకాశములు కలవు. పూర్తి వివరములకు మీ అడ్రసుకల 50 పైసల కవరు పంపండి.

రఫ్‌గా డ్రైవ్ చేసినందుకు ఫలితం అనుకున్నాడు రాజేష్.

"నేను పొద్దుటే అనుకున్నాను ఇలాంటిదేదో మళ్ళీ జరుగుతుందనీ" అంది విమల మూతి మూడు వంకర్లు తిప్పుతూ.

"చాల్లే నోర్ముయ్! నేనేమైనా కావాలని చేస్తున్నానా?" కసురుకున్నాడు రాజేష్.

బానెట్ తీశాడు. అది తిప్పాడు. ఇది తిప్పాడు. ఏది తిప్పినా కారు కదలనని మొండికేస్తూంది.

"వెధవ కారు అమ్మిపారేయాలి! మహారాణికిమల్లే అలా కార్లో దర్జాగా కూర్చోక పోతే. కాస్త దిగి ఆ వట్టకారందిస్తే తప్పా?" అతడిలో అంతకంతకీ విసుగెక్కువై పోతూంది.

అంత కోపంలోనూ ఆమెకి నవ్వొచ్చింది.

"ఇకిలిస్తోంది చూడూ, ఇకిలిస్తోంది" ఆమె నవ్వు అతడి అరికాలిమంట నెత్తికెక్కించింది.

"అదికాదండీ-నిన్నా, ఈ రోజూ కారు ఒక్కలాగే ట్రబులిచ్చిందికదా- నిన్న ఉన్న శాంతం, సహనం ఇవ్వాళ ఎక్కడికి మాయమయ్యాయా అనినవ్వొస్తూంది తప్పా?" అంటూ మళ్ళీ నవ్వింది.

రాజేష్ మాట్లాడకుండా బానెట్‌లో తల దూర్చి రిపేర్ మొదలెట్టాడు.

"అసలు మీకెలాతోస్తే అలా చెయ్యడమే గానీ కాస్తయినా ఆలోచించరుకదా! నిన్న కారు ట్రబులిచ్చిందని తెలుసుకదా! కాస్త ముందే బయల్దేరితే ఏం పోయేదీ!— ఇప్పుడు పెళ్ళివారంతా వెళ్ళిపోయారు. మన వెనకాల ఏ వెహికిల్ వచ్చే అవకాశం కూడా లేదు! కనీసం బస్సులైనా ఈ రూట్లో నడవ్వే- మనమెలా వెళ్ళేదీ?" విమలకి పుట్టెడు దిగులు పుట్టుకొచ్చిందీ.

అప్పటికే రెండుగంటల నుంచీ రిపేర్ చేస్తున్నాడేమో రాజేష్‌కి వళ్ళంతా చెమట పట్టింది. దాహంతో నోరెండిపోతోంది— దానికి తోడు బాబుకూడా లేచి – రాగం అందుకున్నాడు.

"మధ్యలో వీడొకడు! అసలే ఏం చెయ్యాలో తోచక ఛస్తూంటే, వెధవ ఏడ్పూ, వీడూను! వాడలా గుక్కపట్టి ఏడుస్తూవుంటే చూస్తూ కూర్చుంటావేం? పాలు పట్టమని కూడా చెప్పాలా?" గద్దించాడు.

విమల లేచి- అమూల్ పౌడిని గ్లాసులో పోసింది. వేణ్ణీళ్ళ కోసం ఫ్లాస్క్ మూత తీసి - దాంట్లో వున్న నీళ్ళు గ్లాసులోకి ఒంపింది. ఏదో గలగలా శబ్దం. చూస్తే గ్లాసులో గాజు ముక్కలు కన్పించాయి.

"అయ్యో! ఫ్లాస్క్ పగిలిపోయిం


**వెలువడింది!**

మీరు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న

# కుటుంబరావు సాహిత్యం

మొదటి సంపుటం

నవలలు, కథలు, గల్పికలు, నాటికలు.... ఇంకా....

జీవిత రేఖలు, కొ. కు. ఉత్తరాలు, అరుదయిన ఫొటోలతో

1/8 డెమ్మీ 455 పేజీలు — రు. 25-00

(పోస్టేజి అదనం)

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,**

చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-520 004.

బ్రాంచీలు :

**విశాలాంధ్ర బుక్ హౌస్,**

విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం, హన్మకొండ, గుంటూరు.



# హిప్నాటిజం నేర్చుకోండి

వినోద ప్రదర్శనలకు, వ్యాధులను నయం చేయుటకు, స్వయంగాగాని, పోస్టుద్వారాగాని హిప్నాటిజం నేర్చుకోండి. కోర్సు పూర్తిచేసిన ప్రతీవారు అతి సులువుగా హిప్నటైజ్ చేయగలరు.

హిప్నాటిజం మాయ. మంత్రమూకాదు. ఫిజిక్సు, కెమిస్ట్రీలవలె అది కూడ ఒక శాస్త్రం. నేర్చుకోవాలనే సంకల్పం వుంటే స్త్రీలుగాని, పురుషులుగాని ప్రతీవారు దీనిని నేర్చుకోవచ్చు.

హిప్నాటిజంవల్ల మీరు మిమ్మల్ని, మీ కుటుంబాన్ని, బంధు మిత్రులను, మీ సమాజాన్ని అనేక విధాలుగా బాగుచేయవచ్చు. మీలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చు. దేశ, విదేశాలలో డబ్బు, కీర్తి సంపాదించవచ్చు.

హిప్నాటిజంవల్ల ప్రపంచానికి అద్భుతంగా కనబడే అనేక ఘనకార్యాలు చేసి చూపవచ్చు. సాక్షాత్తూ భగవంతులమని చెప్పుకునే బాబాలు, యోగులు, స్వాములు, పరమహంసలు, ఆచార్యులు, మహర్షులు- వీరందరినీ మించి అద్భుతమైన మహిమలు చూపించవచ్చు.

మీకు మీమీద నమ్మకముందా? వుంటే మీరు హిప్నాటిజం నేర్చుకోగలరు. మీకు మీమీద నమ్మకం లేకపోతే హిప్నాటిజం మీకు ఆత్మవిశ్వాసం కలుగచేయగలదు.

పోస్టు ద్వారా వివరములకు రు. 5/—లు పంపండి

**డాక్టర్ వాసూస్ హోమియోపతీ & హిప్నో థెరపీ హాస్పిటల్**

శారదా ఎంటర్‌ప్రైజెస్, వైశ్యాహాస్టలు ఎదుట, కాచీగూడా మెయిన్‌రోడ్,

హైదరాబాద్-500 027.

దంటే యిప్పుడెలా?" అంటూ గ్లాసులో వున్న నీళ్ళన్నీ పారబోసింది. బాబురాగం ఆగే సూచనలు యెక్కడా కన్పించడం లేదు. ఏడ్చి ఏడ్చి వాడి గొంతు బొంగురు పోయింది. యెక్కడ వాడి గొంతెండి పోయి, ఏమయిపోతాడో అనే భయం పట్టుకుంది విమలకి. రాజేష్ చుట్టుపక్కలంతా వెదికి వచ్చాడు. ఎక్కడా నీటి చుక్కే లేదు.

ఎంత యెత్తుకున్నా, తిప్పినా, ఏం చేసినా వాడు ఏడుపు మానడంలేదు. కార్లో కూచ్చుంటే వుక్క-బయటికివస్తే ఎండ! రోడ్డుప్రక్కన చెట్లుండటం ఎంత అవసరమో తెలిసివచ్చింది.

బాబు మరీ ఆకలయినప్పుడిహ ఏడ్వడానికూడా ఓపిక లేక - పెదవులు చప్పరిస్తూ వెక్కుతున్నాడు. ఆ దృశ్యం ఆమె హృదయాన్ని మరీ కెలికివేసింది. ఆరునెలల పసికందు- తల్లి సమక్షంలో ఆకలితో అలమటిస్తూంటే - ఆ తల్లి ఏమీ చెయ్యలేక నిస్సహాయంగా దిక్కులు చూస్తూ వుండవలసిన సమయం వస్తే.... అంతకన్నా ఘోరం మరొకటి వుండదేమో!?

విమల కళ్ళల్లో నీళ్ళు ఉబికి వచ్చాయి. వాడికి తను పాలు మాన్పించినందుకు మొదటిసారిగా తనను తానే అసహ్యించుకుంది. అదే క్షణంలో.... ఆపద్బాంధవిలా దర్శనమిచ్చింది లచ్చి. ఆమెని చూడగానే-అప్పటి వరకూ వున్న విసుగు చప్పున మాయమై, రాజేష్ ముఖంలో ప్రసన్నత తొంగి చూసింది.

ముందుకు వెళ్ళిపోతూన్నదల్లా లచ్చి విమలని చూసి గుర్తుపట్టి, వెనక్కువచ్చి

## దీపం

గుడిలో దీపం వెలుగుతున్నది
కలికి నుదుట అందగించిన సిందూర
తిలకంలా
కొలని నీట అంకురించిన కల్హార
కోరకంలా
గుడిసెలో దీపం మలుగుతున్నది.
జాలరి వలలో చిక్కి గిలగిలలాడు
తున్న చిరుచేపలా
ఆకలి సెగతో 'చిక్కి' విలవిల
లాడుతున్న పసిపాపలా.

—నరాల రామారెడ్డి

"ఎవరూ? వో—తమరా అమ్మగోరూ! మళ్ళా కారు పాడయిందేటి? అరెరె.... మీ సంటోడలా గుక్కపట్టి ఏడుత్తావుంటే సూత్తూ కూసున్నారేటి పాలీకుండా....!" అడిగింది ఆశ్చర్యంగా.

విమల తల దించుకుంది.

"ఇక్కడ మొగోల్లెవల్లూ లేరుగదమ్మా సిగ్గుపట్టానికి ఉన్నది మీరొక్కరేగందా?"

"అదికాదు లచ్చీ!" అంటూ జరిగిందంతా చెప్పింది విమల.

"అయితే తమరికిప్పుడు తమసంటోడి పాలకోసం నీళ్ళు కావాలన్న మాట-కాని యిటు ఐదు కోసులూ.... అటు ఐదు కోసుల్దాకా అసలు నీటి సుక్కయినా పుట్టదే! ఇప్పుడెట్లా?" లచ్చి కంఠంలో విచారం ధ్వనిస్తూంది.

ఇంతలో లచ్చి కొడుకు లేచి విమల కొడుక్కు ప్రమేయంగా రాగం అందుకున్నాడు.

"ఉరె ఉరె....పాలు తాగి గంటైనా కాలేదు గందా అప్పుడే ఆకలవుతున్నాదా? ఎప్పుడూ పాలధ్యాసే గందా పిచ్చి సన్నాసికి" అంటూ కారు పక్కనే చతికిలబడి, రవిక ముడివిప్పి వాణ్ణి దగ్గరకు లాక్కుంది.

కుడిచేత్తో తన జోలెలో వున్న మట్టి ముంతతీసి అందులోవున్న గంజి తాగుతూ ఎడమచేత్తో ఆవకాయ నంజుకుంటూ- "అయినా దొర్సానీ మన పిచ్చిగానీ- ఈ ఎండలకి మన గొంతులే తడారిపోతాంటే సంటోల్ల పేనాలెంతయ్యానీ" చెప్పుకుపోతోంది లచ్చి.


ఏదో పెన్నిధి దొరికినవాడిలా- లచ్చి కొడుకు ఆపురావురుమని పాలు తాగుతూంటే విమల మనసు చివుక్కుమంది. మరుక్షణం ఆమెకో మెరుపులాంటి ఆలోచన తటి "లచ్చీ!" అంటూ తన కొడుకునెత్తుకుని ఆమె దగ్గరకు వెళ్ళి నించుంది.

"అయ్యో- నా మతిమండా! నేను అడిగానెకాదు! 'మీ బాబుకి పాలీమంటారేటంటీ?" అడిగింది లచ్చి మహా బాధపడిపోతూ- విమల అవునన్నట్టుగా తలూపింది. అంతే- లచ్చికొడుకు స్థానంలో విమల కొడుకు పడుకోబెట్టడానికి అరక్షణంకూడా ఆలస్యం జరుగలేదు.

అంతవరకూ లచ్చి రొమ్ముల్ని తడిమిన గజ్జిచేతులూ, లచ్చి వేసుకున్న మురికి బట్టలూ, లచ్చి రొమ్ములకి లచ్చి కొడుకంటించిన చీమిడీ- ఝుమ్మని వాలుతున్న ఈగలూ.... ఏవీ విమల కంటికిపుడు కన్పించడంలేదు- తన బాబు.... గొంతు తడుపుకుంటున్నాడు పునర్జన్మ ఎత్తుతున్నాడు.... అదే.... అదొక్కటే కన్పిస్తాంది.

అయి - విమల సంతోషం క్షణం కూడా నిలువలేదు- విమల కొడుకు ముఖం పక్కకి పెట్టి మళ్ళీ ఏడుపు లంకించుకున్నాడు. వున్నట్టుండి లచ్చి - అప్పుడే ఏదో జ్ఞాపకం వచ్చిందాన్లా- తన రొమ్ముల్ని పిండి చూసి: "అయ్యో- ఒక పాల సుక్కయినా రావడం లేదమ్మగారూ— పాలన్నీ యిందాక నా సంటోడే తాగేశాడు గామాలు- మీ అబ్బాయిగోరికి పాలు రావడంలేదు. ఏం సెయ్యాను సెప్పమ్మా— ఇయ్యాల ఏ పున్నాత్ముఁరాలూ గుప్పెడు మెతుకులు పెట్టింది కాదాయె! పొద్దుణ్ణించీ అన్నం తినకపోతే- పాలెటా వత్తాయి.." అంది.

విమల లచ్చి మాటలు విన్పించుకునే దశలో లేదు. తన బాబు....లేక లేక పుట్టిన తన బంగారు కొండ.... తన కళ్ళముందే



తనక్కాకుండా పోతాడేమో.... భయంతో ఆమెకు ముచ్చెమటలు వస్తున్నాయి.

విమల అవస్థ కనిపెట్టిన లచ్చి సందేహిస్తూనే అడిగింది "అమ్మగోరూ— మీరేటి అనుకోకపోతే- ఇంద ఈ ముంతలో నేనడుక్కు తెచ్చుకున్న గంజి వుంది అది తీసుకుని తాగించండి."

విమల ఒకసారి ఆ గంజివంక చూసింది. ఒకటి రెండు ఈగలు చచ్చి పడున్నాయి అందులో. లచ్చి తాగగా మిగిలిన గంజి. అదీ ఎవరో ముష్టేస్తే తెచ్చుకుని సంపాదించిన గంజి- ముప్పై లక్షలకు యజమానురాలు తాను. ఒక ముష్టి దాన్ని ముష్టెత్తడమా?

అహం – అవసరం... రెండింటిమధ్యా మరో పది నిముషాలపాటు సంఘర్షణ.... అవసరం జయించింది। ఆ ముంతలో వున్న గంజిని తన దగ్గరున్న ఫ్లాస్క్ మూతలో పోసుకుని స్పూన్‌తో ఒక్కొక్క చుక్కే వాడి గొంతులో పోసింది.

ఓ పది నిముషాలపాటు ఆ గంజిని చివరి బొట్టుదాకా తాగి తాగీ—ఇక తాగడానికేం లేక అలసి సొలసి నిద్రపోయాడు విమల కొడుకు.

"నీ ఋణం తీర్చుకోలేను లచ్చీ" విమల కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. "ఆ—ఏవుంది లేమ్మా. ఇందులో।" అంది లచ్చి తేలిగ్గా.

ఓ పక్క రాజేష్ సీరియస్‌గా కారుతో కుస్తీపడూనే వున్నాడు మధ్య మధ్య అతడి మనసుని లచ్చి డైవర్ట్ చెయ్యకుండా వుండివుంటే- అగీపాటికి బాగయిపోయేదే।

"నేనిక వెళ్ళొస్తానమ్మగోరూ! పీకటయిపోతుండాది।" అంటూ లేచింది లచ్చి.

"నీకు పుణ్యం వుంటుంది లచ్చీ—కారు బాగయిందాకా మాకుతోడుండు. అదెప్పుడు బాగవుతుందో- అసలు బాగవుతుందో లేదో తెలీదు! నువ్విప్పుడు వెళ్ళిపోతే— బాబు లేచి పాలకోసం మళ్ళీ ఏడిస్తే—" ఆపైన ఆమెకు మాటలు పెగల్లేదు— కంఠం పూడుకుపోయింది. విమల కళ్ళల్లోంచి రెండు నీటిబొట్లు టపటపా రాలాయి

లచ్చిమనస్సు వెన్నముద్దలా కరిగిపోయింది. "అటాగేలేమ్మా ఉంటాను!" అంటూ మళ్ళీ చతికిలబడింది. విమల మనసు కుదుటబడింది.

తర్వాత ఎప్పుడో రాత్రి ఏడు గంటల ప్రాంతాన కారు బాగయింది.

"నీ మేలు మరిచిపోలేను లచ్చీ- ఇంద ఈ పది రూపాయలు తీసుకో" అంటూ పర్సు తెరిచింది విమల.

"డబ్బులెందుకమ్మా ఒద్దు. మీకిష్టమైతే

మిక్సర్ వాడే గృహిణులకు శుభవార్త!
సూపర్
మల్టిమిక్స్
గ్రైండర్ ఎటాచ్‌మెంట్
కోస్తా ఆంధ్రాలకు డిస్ట్రిబ్యూటర్లు
అన్ని మిక్సర్లకు ఉపయోగించవచ్చును
ప్రవీణా టెక్నో ఎంటర్‌ప్రైజస్
మెయిన్‌రోడ్ కాకినాడ ఫోన్: 4744

"బాలజ్యోతి" చదివి ఆనందించండి!

డాక్టర్, ఇంజనీర్, ఆఫీసర్, కావాలనుకుంటే?



మంచిపనికి మంచిఫలితాన్నిస్తుంది
నూతన సిలబుసననుసరించి
అనుభవజ్ఞులైన అధ్యాపకులచే వ్రాయబడిన
విక్రమ్
ఇంటర్మీడియట్
న్యూమోడల్ టెస్ట్‌పేపర్సు మరియు
గైడ్స్ చదివితే
పరీక్షల్లో మంచిమార్కులతో ప్రథమ శ్రేణిలో
విజయం సాధించగలరు!
అన్ని పుస్తకముల షాపులలో దొరుకును
విక్రమ్ పబ్లిషర్స్ కాళేశ్వరరావురోడ్, విజయవాడ-2

## మల్లెపందిరి

### పోవలసిన మార్గం

తర్కో౽ప్రతిష్ఠః శ్రుతయో విభిన్నాః
నైకోమునిర్యస్య మతం ప్రమాణం।
ధర్మస్య తత్వం నిహితం గుహాయాం
మహాజనో యేన గతస్స పన్థాః॥

ఆలోచనకి అందదు. శ్రుతులు పలురకాలుగా వున్నాయి. ఇతని మతం ప్రమాణము అని చెప్పతగిన ఒక ముని ఎవడూ లేడు. ధర్మతత్వం హృదయాంతరాళంలో ఎక్కడో వుంటుంది. ఇక మనం నడుచుకోడానికి మార్గం ఏమిటి? పెద్దలేవారిన నడిచారో అదే మనం వెళ్ళవలసిన దారీను.

—సౌభరి

మీ గుర్తుగా మీ సీరోటివ్వండి సాలు! ఓసారి నిండుగా కొంగేసుకుని సీర కట్టుకుంటే. ఎట్టాగుంటానో సూడాలని కోరిగా వుంది" సిగ్గుపడ్తూ అడిగింది లచ్చి.

"చీరా....?" విమలకి తన సూట్‌కేస్‌లో వున్న చీరల ఖరీదు జ్ఞాపకం వచ్చింది. ఒక్కటి కూడా ఐదొందలకి తగ్గదు! ఇవ్వడానికి మనస్కొప్పలేదు.

"నా దగ్గర నీ కిప్పుడు యివ్వదగ్గ చీరలేమీ లేవు లచ్చీ. ఈసారి యెప్పుడేనా యిటువేపువస్తే నీ కోసం తప్పకుండా ఓ పాతచీర తీసుకొస్తాను సరేనా?" అంటూ డబ్బు పర్స్‌లో పడేసి జిప్ లాగింది.

"విమలా కారెక్కు! వెళ్దాం!" అన్నాడు రాజేష్. అతడికి మందుకొట్టే సమయమైంది.

విమల కారెక్కి "వెళ్ళొస్తాం లచ్చి—ఇక నువ్వు వెళ్ళు. ఏమండీ, ఇక వెళ్దాం పదండి" అంటూ డోర్ వేసేసింది.

లచ్చి కంగారుగా కారు దగ్గరకు పరుగెత్తుకుని వచ్చి: "అదేంటమ్మా అలా ఎల్లిపోతుండారు? మీ కోసమే గందా నా కింత ఆలీసమైంది. ఈ కార్లో యింకో ఐదు కోసులు ఎనక్కొచ్చి సిరిరాంపురంలో మా మావకాడ నన్ను దింపెల్లిపోండి. పెందరాల పోకపోతే మా మావ బెంబేలెత్తిపోతాడు. లేక లేక పుట్టిన బిడ్డడేమో ఆడికి ఈడంటే ఆరోపేనం! రేత్రి పూట మమ్మల్ని ఎక్కడికీ ఎల్లనీడు" చెప్తూనే వుంది.

విమల గుండెలో రాయిపడింది. "ఇప్పుడు మళ్ళీ వెనక్కా? దీని దుంపతెగ— దీనికి కార్లో కూర్చోవాలని ఎంత షోకో" అనుకుంది— పైకి మాత్రం: "ఐదు కోసులంటే ఎంత దూరం లచ్చీ. దగ్గరేగా అయినా నీకిలా నడిచి వెళ్ళడం కొత్త కాదుగదా! నీకోసం మళ్ళీ వెనక్కి వస్తే, కారు దార్లో మళ్ళీ పాడయిపోతుందేమోనని భయంగా వుంది. అంతే" నసిగింది విమల.

రాజేష్ తన ధోరణిలో ఆలోచిస్తున్నాడు. అవును యిప్పుడు వెనక్కి వెళ్ళి లచ్చిని దించి వస్తే ఏమిటి లాభం? పక్కన విమల వున్నంతకాలం తను లచ్చితో సరసాలాడటానికి వీలుండదు. తన శ్రమా, పెట్రోల్ వేస్ట్ తప్ప తన కొరిగేదేమీ వుండదు. సిరిరాంపురం! అంటే శ్రీరాంపూర్ అన్నమాట. ఓహ్ పిట్ట అడ్రస్ దొరికింది. ఈసారి కారేసుకుని ఒంటరిగా వచ్చి—ఆపై మత్తెక్కించే ఆలోచనలతో వేగిపోయాడు రాజేష్.

"దొరా నువ్వయినా సెప్పు దొరా! నన్ను మా యింటికాడ దింపకపోతేమానె నన్నొంటరిగా వొదిలి ఎల్లకండి దొరా!" లచ్చి బ్రతిమాలుతోంది.

"అయితే మమ్మల్నిప్పుడేం చేయమంటావ్?" రాజేష్ ముఖం చిట్లించుకున్నాడు.

"మీరట్టా కోపం తెచ్చుకుంటే యెట్లా దొరా! ఆ కన్పించే గుట్టల్లోంచి సీకటేల తోడేల్లొత్తాయంటారు! అందునా నా నెప్పుడూ సీకటేల పెయినం సెయ్యలేదు బాబూ! కావాలంటే ఈ రేత్రి అందరం కలసి యిక్కడే ఈ కార్లో కునుకుదీసి— రేపొద్దున యెవరిదార్నాల్లం ఎల్లిపోదాం! కాదనకండి దొరా"

కారు హెడ్‌లైట్స్ కాంతిలో లచ్చి కళ్ళు భయంతో లేడికళ్ళకిమల్లే బెదిరిపోతున్నాయ్.

రాజేష్ ఆలోచిస్తున్నాడు. పోనీ లచ్చి చెప్పినట్టు ఈ రాత్రి యిక్కడే వుండి. రేపు తెల్లవారి వెళ్తే.... ఊహుఁ లచ్చి అందాల్ని కళ్ళారా చూసి— యిప్పటికే పిచ్చెక్కిపోయిన తను- లచ్చినీ, విమలనీ పక్కనే పెట్టుకుని— ఇద్దర్లో ఏ ఒక్కరినీ పొందకుండా— తనీ రాత్రి నిద్రపోగలడా అసలు? ఇంపాసిబుల్!

తనకు వున్నఫళాన ఇప్పుడు మందు కావాలి- అంతకన్నా ఒక ఆడది కావాలి. తనలోని ఈ కోరికల వేడి చల్లారక ముందే తనిల్లు చేరుకోవాలి. అందినట్టే అంది. అందకుండా పోయిన లచ్చిని తలుచుకుంటూ- ఎప్పుడో ఒకప్పుడు తను అందుకోబోయే లచ్చి సౌందర్యాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ అందుబాటులో ఎవరుంటే వాళ్ళతో.... ఎవరూ దొరక్కపోతే.... క....నీ....స....o తన భార్య విమలతో తనీరాత్రి గడపాలి.

రాజేష్ పిడికిలి బిగిసుకుంది. విమల చెయ్యి అతడిచేతిలోపచ్చడయిపోతూంది. "సారీ లచ్చీ! ఏమీ అనుకోకు! అవతల నాకర్జంట్ పనులున్నాయి. అయినా నువ్వు భయపడాల్సిన పనేంలేదు— మీ మావకి నువ్వంటే ప్రాణం అన్నావ్‌గా-ఈపాటికి నిన్ను వెదుక్కుంటూ వాడు బయల్దేరే వుంటాడు. ఇందు యిది తీసుకో!" అంటూ ఓ పదిరూపాయల కాగితం ఆమె చేతిలో కుక్కి, చెయ్యి నొక్కి స్టార్ట్ చేశాడు.

కారు కదిలింది- అక్కడ అంతరాత్రి, ఆ నిర్జన ప్రదేశంలో ఆ తల్లీ బిడ్డల్ని అలా నిర్దాక్షిణ్యంగా వదిలి.

లచ్చి గుండెలు అవిసిపోయాయి. వంగి చీకట్లో దేనికోసమో తడిమింది. మరుక్షణం కారు వెనుక అద్దాలు భళ్ళుమన్నాయి. స్టీరింగ్ వశం తప్పింది కీచుమంటూ వెళ్ళి రోడ్డు పక్కనే వున్న గొయ్యిలో ఇరుక్కుపోయింది కారు. లచ్చి వెనక్కి చూడకుండా పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ చీకట్లో— నిర్భయంగా శ్రీరాంపూర్ దారి పట్టింది.